క్లుప్తంగా

ఘనంగా సీతారాముల ఊరేగింపు



వడివారిపల్లెలో సీతారాముల చిత్రపటం ఊరేగింపు చేస్తున్న భక్తులు

సిద్దవటం : మండలం పరిధి బొగ్గిడివారిపల్లె గ్రామ పంచాయతీలోని వడ్డివారిపల్లె గ్రామంలో శనివారం రాత్రి సీతారాముల చిత్రపటం ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని గ్రామం లోని యువకులు, పెద్దలు, మహిళలు సీతారాముల భజన పాటలతోపాటు డీజే సౌండ్ సిస్టంతో గ్రామ వీధుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి పల్లకీ ఇళ్ల వద్దకు రాగానే మహిళలు కాయకర్పూరాలను సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

రేపు ఎమ్మెల్యే కొరముట్ల నామినేషన్

ఓబులవారిపల్లె : రైల్వేకోడూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను ఐదో సారి నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి ఉదయం 11.30 గంటలకు ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేయనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల తొలి విడత నామినేషన్ దాఖలు చేశానని, పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం ఘనంగా నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, కార్పొరేషన్ డైరెక్టర్‌లు, నాయకులు ప్రజాప్రతినిధులు, అభిమానులు అందరూ రావాలని కోరారు.

నేడు ప్రచారం

పుల్లంపేట : మండల పరిధిలోని కొత్తపేట, కోనెయ్యగారిపల్లి పంచాయతీలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముస్తాక్ తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీపీ, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

24న మండల సమావేశం

చిన్నమండెం : మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ సుధామాధురి అధ్యక్షతన ఈ సమావేశం జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలని సూచించారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష

సంబేపల్లె : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఇందుకోసం 107 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 87 మంది హాజరయ్యారు. ఈ పరీక్షలను ఎంఈఓ-2 శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ పర్యవేక్షించారు.

నేడు కట్టావారిపల్లిలో ప్రచారం

పెనగలూరు (ఓబులవారిపల్లె) : మండలంలోని కట్టావారిపల్లి పంచాయతీలో సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ప్రచారం నిర్వహించనున్నట్లు మండల వైస్ ప్రెసిడెంట్ కొండూరు విజయ్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరు కావాలని ఆయన తెలియజేశారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు.. అభివృద్ధికి మలుపు

- జగనన్న పాలనలో ఇంటింటికీ సంక్షేమ లబ్ధి
- మరింత మెరుగైన పాలన కోసం ఆదరించండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



మాధవరంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధికి మలుపు అవుతుందని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాయచోటి రూరల్ పరిధిలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 7 వరకు ఏకధాటిగా ప్రచారం సాగించారు. 31 పల్లెలను చుట్టివస్తూ గడపగడపకు వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మీ ఇంటి వద్దకే వస్తాయన్నారు. అలాగే మరింత మెరుగైన పాలన సాగాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలని కోరారు.

అండగా ఉంటామన్న మాధవరం గ్రామస్తులు

నీకు మేము అండగా ఉంటామని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డితో మాధవరం గ్రామ ప్రజలు అన్నారు. ముస్లిం మైనార్టీలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాలం నుంచి మేలు జరుగుతోందన్నారు. ముస్లింల కోసం 4 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. సీఎం జగన్ ఉర్దూ భాషను రెండవ అధికార భాషగా గుర్తింపు తెచ్చారని చెప్పారు. అందుకే వైఎస్సార్‌సీపీకి మేమంతా అండగా నిలుస్తామని మైనార్టీ ప్రజలు అన్నారు.

ఏకిలలను బీసీలలో చేర్చిన మేలు మరవలేము

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఏకిలలను బీసీలలో చేర్చడం వలన మాకు ఎంతో మేలు జరిగిందని, ఈ మేలును మేము ఎన్నటికీ మరవలేమని కొండకిందపల్లె, పేయలవాండ్లపల్లె, కాల్వపల్లె, బండికిందపల్లెలకు చెందిన ఏకిలలు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఎదుట ఆనందం వ్యక్తం చేశారు.

పల్లెపల్లెన అపూర్వ స్వాగతం

ప్రచారం చేసుకొంటూ పల్లె పల్లెకు వెళ్లిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ప్రతి పల్లెలోనూ అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ పాలనలోనే పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అన్ని రంగాలలో మేలు జరిగిందన్నారు. ప్రధానంగా బీసీలకు ఎంతో మేలు జరిగిందని చెప్పారు. బీసీలంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదని బ్యాక్ బోన్ అని ప్రభుత్వం నిరూపించిందన్నారు. 53 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి, ప్రతి సామాజిక వర్గం వారికి మేలు చేశారని తెలిపారు. నాయీబ్రాహ్మణలకు దేశ చరిత్రలోనే ఎవరూ ఇవ్వనంత గుర్తింపు ఇచ్చి మంత్రివర్గంలో, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లురెడ్డి, మండల బీసీ నాయకులు పల్లపు రమేష్, సర్పంచ్ దివాన్ ఎంపీటీసీ విశ్వనాథనాయుడు, రామ్మోహన్ నాయుడు, కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, గంగిరెడ్డి, రమేష్‌రెడ్డి, సైకం రమేష్ రెడ్డి, ఓదివేటి సుదర్శన్‌రెడ్డి, రెడ్డిరామిరెడ్డి, గంగిరెడ్డి, గంగయ్య, రెడ్డప్ప, శ్రీనివాసులరెడ్డి, పాపయ్య, మనోహర్ నాయుడు, గంగయ్య నాయుడు, పెద్దినాయుడు, చంద్రశేఖర్ నాయుడు, నాగార్జున, నాగార్జునరెడ్డి, ఆనందరెడ్డి, సాయిమనోహర్, అశ్వద్ధామ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దే



వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్లు, నేతలతో కలసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి శివలలిత

రాయచోటి అర్బన్ : మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో దాదాపు 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సతీమణి గడికోట శివలలిత అన్నారు. ఆదివారం ఆమె మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సీపీ నేతలతో కలసి పట్టణంలోని 14వ వార్డులో ప్రచారం చేశారు. వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల కరపత్రాలను అందజేస్తూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జానం రాధ, సాదక్‌అలీ, వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఫయాజ్ అహమ్మద్, బేపారి మహమ్మద్‌ఖాన్, రియాజ్ అహమ్మద్, జానం రవీంద్రయాదవ్, జాఫర్ అలీఖాన్, రహంతుల్లాఖాన్, చిల్లీస్ ఉమర్, రవిరాజు, సుగవాసి శ్యామ్‌కుమార్, సంజీవతోపాటు పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

కలిసికట్టుగా వైఎస్సార్‌సీపీని గెలిపిద్దాం



దేవూరు చిన్నవెంగల్‌రెడ్డితో సమావేశంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



బీఎల్ నరసింహారెడ్డితో సమావేశంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల

- అత్యధిక మెజార్టీకోసం కృషి చేయాలి
- ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి

పెనగలూరు (ఓబులవారిపల్లె) : అందరం కలిసికట్టుగా పని చేసి వైఎస్సార్‌సీపీని గెలిపించి, ముఖ్యమంత్రిగా మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని చేద్దామని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు.

ఆదివారం ఉదయం పెనగలూరు పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ దేవూరు చిన్న వెంగల్‌రెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులతో కలిసి ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ చిన్న వెంగల్‌రెడ్డి పరిధిలోని ప్రతి ఓటరును కలిసి వైఎస్సార్‌సీపీకి ఓటువేసేలా కృషి చేయాలని తెలియజేశారు. మండలంలో భారీ మెజార్టీని తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం చిన్న వెంగల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం శ్రమించి పని చేస్తామని అన్నారు. అత్యధికంగా ఓట్లు వచ్చేలా తన వంతు కృషి చేస్తానన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడు బీఎల్ నరసింహారెడ్డితో సమావేశం

పెనగలూరు పంచాయతీలోని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బీఎల్ నరసింహారెడ్డితో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యధిక ఓట్లు ఉన్న ఈ పంచాయతీలో భారీ మెజార్టీ వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అందుకోసం కార్యకర్తలు, యువకులు ఉత్సాహంగా ఉన్నారని, ఇక్కడి పరిస్థితిని బట్టి చూస్తే తెలుస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మీ పరిధిలోని ఓటర్లను కలిసి ప్రభుత్వ పథకాలను వివరించి వైఎస్సార్‌సీపీకి ఓటు వేసేలా కృషి చేయాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా వారి ఖాతాలలో జమ చేసిన ఘనత కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఒక్కొక్క కుటుంబం ఏడాదికి రూ.1 లక్షలు వరకు ప్రభుత్వం నుంచి లబ్ధి పొందారని, ఇలాంటి పథకాలను ప్రజలకు వివరించి వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసేలా కృషి చేయాలన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ పెనగలూరు మండలానికి సోమశిల బ్యాక్ వాటర్ నీటిని తీసుకురావడంతోపాటు ప్రభుత్వ పథకాలు ప్రతి కుటుంబానికి అందించడం జరిగిందన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం కృషి చేయాలన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బీఎల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరినీ పార్టీలో కలుపుకొని పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తామని తెలియజేశారు. ముఖ్యంగా అన్ని గ్రామాలలో నాయకులను కలిసి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తలమంచి ధనుంజయరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, ఆకుల చిన్న, సురేష్ రెడ్డి, పెనగలూరు సొసైటీ ఉపాధ్యక్షులు కందల జయరామయ్య, ఓబిలి మాజీ సర్పంచ్ పులి నారాయణ, నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రమణతోపాటు కోడూరు, చిట్వేలి, ఓబులవారిపల్లె మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

రామరాజ్యాన్ని తలపిస్తున్న జగనన్న ప్రభుత్వం



మహిళలతో మాట్లాడుతున్న నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లి : జగనన్న ప్రభుత్వం రామరాజ్యాన్ని తలపిస్తోందని, చంద్రబాబు వద్దు, ఆంధ్రరాష్ట్రానికి కరువు వద్దు, జగనన్నకే మళ్లీ మా ఓటు అంటూ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బీసీ నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయన మండలంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం పర్యటించి మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంతకుముందు ఉన్న చంద్రబాబు ప్రభుత్వంలో మాకు కరువు కష్టాలు తప్ప మేమేం బాగుపడింది లేదని, జగనన్న ప్రభుత్వం వచ్చాక మా బిడ్డలకు ఇంగ్లిషు విద్య అందించడం జరిగిందని, అలాగే అమ్మఒడి వచ్చిందని, అలాగే వాహన మిత్ర, విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేశారన్నారు. రైతు భరోసాతోపాటు రజకులకు రూ.10 వేలు, నాయీబ్రాహ్మణులకు రూ.10 వేలు, మత్స్యకారులకు రూ.10 వేలు, నేతన్న నేస్తం రూ.24 వేలు, టైలర్లకు రూ.10 వేలు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మా అభ్యున్నతకు పాటుబడిన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయన రుణం తీర్చుకునే సమయం ఇప్పుడు వచ్చిందని, మేమందరం కూడా జగనన్నను మరొక్కసారి ముఖ్యమంత్రిని చేసుకోవడానికి సిద్ధమై ఉన్నామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డికి ఒక ఓటు, ఎంపీ మిథున్‌రెడ్డికి ఒక ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వారు సంతోషం వ్యక్తం చేశారన్నారు.

మంచి చేశాం.. ఓటు వేయండి



ప్రచారం నిర్వహిస్తున్న ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి, ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి

ఓబులవారిపల్లె : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి మంచి చేశారని, కావున ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఏపీ టీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని పున్నాటివారిపల్లి, అరవపల్లె దళితవాడ గ్రామాలలో సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి, సర్పంచ్ జయపాల్‌రెడ్డి, నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, రైల్వేకోడూరు ఎమ్మెల్యేగా కొరముట్ల శ్రీనివాసులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముద్దా రామసుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ గూడూరు గౌరీశంకర్ రాజు, కొమ్మూరు నరసింహారెడ్డి, వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్‌పీ శివారెడ్డి, పీఎస్ రామసుబ్బారెడ్డి, ఎంఎస్ఆర్, ముక్కా శ్రీకాంత్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మల్లెం పీరయ్య, సర్పంచ్‌లు జయపాల్ రెడ్డి, పోలి పాపిరెడ్డి, జరుగు నారాయణరెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు అక్కిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ ముక్కా రూపేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు వత్తలూరు రోహిణీ కుమార్‌రెడ్డి, పైడిగిరి నాయుడు, దుర్గా ప్రసాద్, రమేష్ రాజు, జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ సుంకేశుల రఫీ, మాజీ ఎంపీటీసీ మురముట్ల గురుప్రసాద్, వ్యవసాయ మండలి అధ్యక్షులు నందలూరు వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, సయ్యద్ ఖాదర్ బాషా, షేక్ మౌలా సాహెబ్, షేక్ ఖాదర్ సాహెబ్, ఓబులవారిపల్లె వైఎస్సార్‌సీపీ యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ రథసారథికి పట్టం కడుదాం



గాలివీడు : గోపనపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న గడికోట సుదీప్‌రెడ్డి

గాలివీడు : సంక్షేమ రథసారథి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించుకొని, తిరిగి పట్టం కడుదామని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి గడికోట సుదీప్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గోపనపల్లె, ప్యారంపల్లె గ్రామాలలో మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యదుభూషణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆవుల నాగభూషణ్‌రెడ్డి, సర్పంచ్‌లు చెన్నకేశవరెడ్డి, హరిష్ కుమార్‌రెడ్డి(నాని), ఉమాపతిరెడ్డి, ఎంపీటీసీలు చంద్రప్రకాష్‌రెడ్డి, అమానుల్లా, మైనార్టీ అధ్యక్షుడు మన్సూర్, వైఎస్సార్‌సీపీ నాయకులు భానుమూర్తి రెడ్డి, శివగంగిరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ రమణారెడ్డి, బీసీ నాయకులు అయ్యప్ప, మైనార్టీ నాయకులు మహబూబ్‌బాషా, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రామాపురం : ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి

ప్రగతి, సంక్షేమమే శ్రీరామరక్ష

రామాపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే వైఎస్సార్‌సీపీకి శ్రీరామరక్ష అని లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ కొత్తపల్లిలో మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, సోదరుడు సందీప్‌రెడ్డి, ఎంపీటీసీ సూరం నాగభూషణమ్మ ప్రచారం నిర్వహించారు. దళితవాడన నల్లగుట్టపల్లె కస్పాలో ఇంటింటికీ వెళ్లారు. వైఎస్సార్‌సీపీ తరపున రాయచోటి శాసనసభ్యులుగా పోటీ చేయుచున్న శ్రీకాంత్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, సింగిల్ విండో ప్రెసిడెంట్ అయోధ్యపురం పెద్దిరెడ్డి, సర్పంచ్ అయోధ్యపురం భూషన్ రెడ్డి, రామాంజనేయులు, రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, డైరెక్టర్ ఆంజనేయులు, కనపర్తి చెన్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ మురళీధర్‌రెడ్డి, రాజారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సుకుమార్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, సత్య యాదవ్, వైస్ ఎంపీపీ రవిశంకర్‌రెడ్డి, బాబు, ఆర్ఎంపీ రమణ, ఓబులేసు, ఆంజనేయులు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల హితమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం



సంక్షేమం ద్వారా జరిగిన లబ్ధిని మహిళకు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చిట్వేలి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల హితం కోసమే పాలన సాగించారని, వారి అభ్యున్నతి కోరి సంక్షేమ పథకాలను అమలు పరిచారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం వెంకట్రాజుపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డిని, రైల్వేకోడూరు ఎమ్మెల్యేగా కొరముట్ల శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌వీ మోహన్‌రెడ్డి, ఉమా మహేశ్వర్‌రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, సర్పంచ్‌లు బాలు, ఈశ్వరయ్య, గులాంబాషా, స్థానిక నాయకులు శ్రీనివాసులురెడ్డి, శివారెడ్డి, వెంకటరెడ్డి, మధుసూదన్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



ఇంటింటి ప్రచారంలో రాజంపేట వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి



ఆకేపాటి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కాపు యువకులు

- ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి

వీరబల్లె (రాయచోటి టౌన్) : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆదివారం వీరబల్లె మండలంలోని పెదివడు గ్రామంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మరింత మేలు జరగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహనరెడ్డిని చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తరువాత సంఘంవాండ్లపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ గాలివీటి విజయభ్కార్‌రెడ్డి, ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి, రాజంపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు గాలివీటి మదన్‌రెడ్డి, వీరబల్లె వైఎస్సార్ సీపీ నాయకుడు గాలివీటి వీరనాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అమరనాథరెడ్డి, నాగిరెడ్డి, వీఆర్ వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న వెంటే కాపు యువత

నందలూరు(రాజంపేట) : కాపుల సంక్షేమం కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెన్నంటే కాపు యువత నిలవాలని రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి కోరారు. నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె అర్బన్‌లోని ఇసుకుపల్లె గ్రామానికి చెందిన కాపు (బలిజ) యువకులు మూకుమ్మడిగా ఆకేపాటి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆకేపాటి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కాపు సామాజికవర్గానికి పెద్దపీట వేశారన్నారు. క్యాబినెట్‌లో కాపు సామాజికవర్గానికి చెందిన వారికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, తద్వారా కాపులకు మేలు చేసే కార్యక్రమాలను చేశారన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా కాపునేస్తం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని రుణాలను అందజేశారన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు బలిజల పట్ల మొసలి కన్నీరు కారుస్తాయన్నారు. ఎంపీగా పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో పసుపులేటి వీరరెడ్డయ్య, అరిగెలసాయి, తరుగు సురేంద్రబాబు, హనుమంతు సుబ్రమణ్యం, నాగ్గరి సుబ్రమణ్యం లడ్డు, అన్నం సురేష్‌కుమార్, పసుపులేటి కళ్యాణ్, అనుబోలు రామ్‌హర్షిత్‌తోపాటు పలువురు యువకులు ఉన్నారు. కార్యక్రమంలో నందలూరు వైఎస్సార్‌సీపీ నేతలు అరిగె సోదరులు అరిగె హరిబాబు, అరిగెమణి, గుండుమల్లికార్జునరెడ్డి, సోమిశెట్టి సురేష్, బండారు వెంకటతేజలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



రాయచోటి టౌన్: ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు



ఓబులవారిపల్లె : సాయికిషోర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కాపు నాయకులు, కార్యకర్తలు



రామాపురం : వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

రాయచోటి టౌన్ : రాయచోటి రూరల్ పరిధిలోని మాధవరం గ్రామంలో పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహణలో భాగంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాధవరం గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన సైకం రమేష్‌రెడ్డి, ఓదివేటి సుదర్శన్‌రెడ్డి, భూషణంరెడ్డి, గంగిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, గంగయ్య, సాయి, అశ్వద్ధామ, ప్రసాద్‌లతోపాటు వారి అనుచరులు టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వీరు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్, సర్పంచ్ దివాన్, ఎంపీటీసీలు విశ్వనాథనాయుడు, రామ్మోహన్ నాయుడు, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

ఓబులవారిపల్లె : మండల కేంద్రంలోని పున్నాటివారిపల్లి గ్రామానికి చెందిన కొవ్వూరు శివతోపాటు పది కుటుంబాలు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు టంగుటూరు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వారు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొత్తలూరు సాయికిషోర్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు టంగుటూరు శివారెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆయన నాయకత్వంపై నమ్మకంతో పున్నాటివారిపల్లి గ్రామానికి చెందిన పది కాపు కుటుంబాలు వైఎస్సార్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్‌పీ జయపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, వైఎస్సార్ పార్టీ యువ నాయకులు ముద్దా రామసుబ్బారెడ్డి, రైల్వేబోర్డు మెంబర్ తల్లెం భరత్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ మండల అధ్యక్షులు ఎస్.వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సానుగారి సుబ్బారెడ్డి, ఓబీ రవీంద్రారెడ్డి, టంగుటూరు సుధాకర్‌రెడ్డి, పున్నాటి సుబ్రమణ్యంరెడ్డి, టంగుటూరు మధుసూదన్‌రెడ్డి, పున్నాటి లోకేశ్వర్‌రెడ్డి, విశ్వనాథ, సానుగారి హరి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

రామాపురంలో..

రామాపురం : మండలంలోని రాచపల్లి గ్రామం గంగనేరులో గత 20 సంవత్సరాలుగా టీడీపీలో ఉన్న గాలివీటి నాగేందర్‌రెడ్డి కుటుంబం ఆదివారం టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాచపల్లి గ్రామం సర్పంచ్ వెంకట్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాచపల్లి గ్రామం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.